

జయంతి అపార్ట్‌మెంట్ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని, కార్పొరేటర్ మహేశ్వరి తదితరులు

ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

బేగంపేట, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం బేగంపేట డివిజన్ బ్రాహ్మణవాడిలోని జయంత్ అపార్ట్‌మెంట్ పరిసరాల్లో అధికారులతో కలిసి ఆయన పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో సివరేజీ లైన్ అస్తవ్యస్తంగా ఉండడంతో పాటు వర్షపునీరు రోడ్లపై నిలువ ఉండడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలిపారు. పలు చోట్ల రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ ప్రాంతంలో నూతన సివరేజీ లైన్ నిర్మాణంతో పాటు రోడ్ల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఎమ్మెల్యే తలసాని ఆదేశించారు. కార్యక్రమంలో పలు విభాగాల అధికారులతో పాటు నాయకులు టి. శ్రీహరి, నరేందర్, శేఖర్, ఆరీఫ్, శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఖైరతాబాద్ సర్కిల్ ఉప కమిషనర్ జగన్

పారిశుధ్య నిర్వహణ సజావుగా జరగాలి: జడ్సీ

ఖైరతాబాద్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం వాణిజ్య కార్యకలాపాలకు రాత్రి సమయాన్ని పొడిగించడంతో ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణపై 24 గంటల పాటు పర్యవేక్షించాలని ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి అన్ని సర్కిళ్ల ఉప కమిషనర్లకు సూచించారు. జోనల్ కమిషనర్ ఆదేశాలతో అన్ని సర్కిళ్ల ఉప కమిషనర్లు వైద్యాధికారులు, శానిటేషన్ ఏజెన్సీలైన మెక్‌క్లీన్, ఐక్సోరా ప్రతినిధులతో శనివారం సమావేశాలు నిర్వహించారు. వాణిజ్య కార్యకలాపాలు జరిగే ప్రాంతాల్లో 24 గంటల పాటు స్వీపింగ్ జరగాలని, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి తరలింపజేయాలని ఏజెన్సీ ప్రతినిధులకు తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో లోపాలు కనిపిస్తే ఏజెన్సీలకు జరిమానాలు తప్పవని జడ్సీ హెచ్చరించారు. ఈ పనులను ఆయా సర్కిళ్ల వైద్యాధికారులు, ఉప కమిషనర్లు పర్యవేక్షిస్తారని తెలపారు.



సభలో మాట్లాడుతున్న తెలంగాణ వక్ఫ్‌బోర్డు చీఫ్ లీగల్ ఆఫీసర్ రాందాస్

దేశంలో స్త్రీలను రక్షించాలి : రాందాస్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): దేశంలో స్త్రీలు రక్షింప బడితే దేశం సుభిక్షంగా ఉంటుందని, వ్యవస్థ కుంటుపడుతుంటే ప్రశ్నించే స్వేచ్ఛ కావాలని తెలంగాణ వక్ఫ్‌బోర్డు చీఫ్ లీగల్ ఆఫీసర్ రాందాస్ అన్నారు. దళిత స్త్రీ శక్తి ఆధ్వర్యంలో శనివారం లక్డీకపూల్‌లోని అంబేద్కర్ రిసోర్స్ సెంటర్‌లో "స్వతంత్ర భారతంలో భావ ప్రకటనా స్వేచ్ఛ" అనే అంశంపై నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, దేశ రాజకీయాల అమలు తీరును అర్థం చేసుకొని సమాజ పురోగతికి పూనుకోవాలన్నారు. పీఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ ప్రతి పౌరులు రాష్ట్రాలు, దేశాలకు ఆర్థిక ప్రగతి చేకూరుస్తున్నారన్నారు. ఈ సభకు దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ ఝాన్సీ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ప్రొ. పద్మజా షా, డా. సిద్దీజ్ రావు, సజయ, దళిత స్త్రీ శక్తి కోఆర్డినేటర్లు సరళ, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

సనత్‌నగర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై నిషేధం అనే అంశంపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు సనత్‌నగర్ డివిజన్ మోడల్ కాలనీలో గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడకుంటా జాగ్రత్తగా ఉండాలని సందేశం ఇచ్చారు. సారిపల్లి కొండలరావు మాట్లాడుతూ మత్తులో పడి యువత తమ జీవితాలను నాశనం చెదకోవద్దన్నారు. కార్యక్రమంలో సంజీవ రెడ్డి ఇన్‌స్పెక్టర్ అఖిల, నిర్వాహకులు. శాయి. సుబ్బారెడ్డి, రాజేందర్, హరిబాబు, నాగమణి రాజేశ్వరి, చంద్రశేఖర్. దశరథ రెడ్డి పాల్గొన్నారు.



జలమండలి డీజీఎం ఇంద్రశీలతో మాట్లాడుతున్న కార్పొరేటర్ కవితారెడ్డి

తాగునీటి, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి

● కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

బంజారాహిల్స్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): తాగునీటి, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన చోట కొత్త పైప్‌లైన్‌లు నిర్మించాలని వెంకటేశ్వరనగర్ కాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి అన్నారు. జలమండలి డీజీఎంగా బాధ్యతలు స్వీకరించిన ఇంద్రశీలతో ఆమె శనివారం సమావేశమయ్యారు. డివిజన్ సమస్యలపై చర్చించారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 7, మరికొన్ని ప్రాంతాల్లో పైప్‌లైన్ పూర్తిగా ధ్వంసం అయిందన్నారు. చాలా ప్రాంతాల్లో తాగునీరు లో ప్రెషర్‌తో వస్తుందని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

25, 26న కృష్ణాష్టమి వేడుకలు

బంజారాహిల్స్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ స్వయంభు లక్ష్మీ నర్సింహస్వామి (స్వర్ణ) దేవాలయంలో హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 25, 26న కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. రాధాగోవింద్‌లకు 108 కళశాలతో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

వైద్యురాలిని హత్యచేసిన వారిని శిక్షించాలి

● వైద్య సిబ్బంది నిరసనలు, ర్యాలీలు

ఎర్రగడ్డ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): కోల్‌కత్తాలో వైద్యురాలి అత్యాచారం, హత్యపై సత్వరమే న్యాయం కావాలని ఎర్రగడ్డలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల వైద్యులు, సిబ్బంది విధులను బహిష్కరించారు. కేవలం అత్యవసర సేవలను మాత్రమే కొనసాగించారు. ఆస్పత్రి బయట ప్లకార్డులతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎర్రగడ్డ ఆయుర్వేద ఆస్పత్రి నుంచి కళ్యాణ్ నగర్ మీదుగా, జేజే హాస్పిటల్, ఎస్సార్ నగర్ మీదుగా తిరిగి ఆయుర్వేద ఆస్పత్రి వరకు శాంతియుత ర్యాలీని నిర్వహించారు. హత్య వెనుక ఎటువంటి శక్తుల హస్తం ఉందో తేల్చాలని అన్నారు. అత్యాచార ఘటన పరిశీలిస్తే ఇందులో చాలామంది హస్తం ఉన్నట్టు తెలుస్తుందని అందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీనివాసులు, అనుపమ, నాగరాజు, శ్రీ తేజ, అనిత తదితరులు పాల్గొన్నారు.



ఫిలింనగర్ మహనీయుల విగ్రహాల వద్ద ప్లకార్డులతో నిరసన చేస్తున్న డాక్టర్ నర్సింహ, వైద్య ఉద్యోగులు



శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న నిమ్స్ వైద్యులు, సిబ్బంది

బీజేపీ మహిళా మోర్చా ర్యాలీ

ఖైరతాబాద్, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో ఉన్న పీజీ వైద్యురాలిని కాపాడలేకపోయిన పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన పదవికి రాజీనామా చేయాలని బీజేపీ రాష్ట్ర మహిళామోర్చా డిమాండ్ చేసింది. వైద్యురాలిపై హత్యాచారం ఘటన నేపథ్యంలో తెలంగాణ బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఎన్టీఆర్ మార్గంలోని డాక్టర్ అంబేడ్కర్ భారీ విగ్రహం నుంచి పీపుల్స్‌ప్లాజా వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సంఘటన జరిగి వారం గడచినా ఇప్పటివరకు కేవలం ఒక్కరినే అరెస్టు చేసి మిగతావారిని కాపాడుతున్నారని ఆరోపించారు.

కార్యక్రమంలో బీజేపీ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రాధా ధీరజ్‌రెడ్డి, కార్పొరేటర్లు అమృత, రాజ్యలక్ష్మి, జాతీయ మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ పద్మ వీరపనేని పాల్గొన్నారు



వియ్ ఫర్ ఉమెన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పీపుల్స్‌ప్లాజా లవ్ హైదరాబాద్ వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న నిర్వాహకులు



ఎన్టీఆర్ మార్గంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ మహిళా మోర్చా నాయకురాళ్లు



శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న ఎర్రగడ్డ ఆయుర్వేద ఆస్పత్రి వైద్య విద్యార్థులు



నిరసన వ్యకం చేస్తున్న ఎర్రగడ్డ నీలిమ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది





నెక్లెస్ రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాళ్లు

నిందితులను కఠినంగా శిక్షించాలి

● ఏహెచ్‌హెచ్‌ఏ అధ్యక్షుడు మార్తా రమేష్



హైదరాబాద్ సిటీ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): కోల్‌కత్తాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో ట్రెయినీ డాక్టర్‌పై లైంగిక దాడికి పాల్పడి, హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని అసోసియేషన్ ఆఫ్ హెల్త్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ (ఏహెచ్‌హెచ్ఏ) డాక్టర్ మార్తా రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్యం కోసం తమ జీవితాలను అంకితం చేసే డాక్టర్లపై ఇలాంటి దాడులు జరగడం అత్యంత విచారకరమన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనల పునరావృతం కాకుండా ఉండాలంటే దేశ వ్యాప్తంగా మెడికోలందరికి సమగ్ర భద్రతా చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం పంజాగుట్ట నిమ్స్ సంఘం ఆధ్వర్యంలో హత్యకు గురైన ట్రెయినీ డాక్టర్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. ఐఎంఏ తెలంగాణ, నిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ఆర్‌డీఏ) నాయకులు కోల్‌కతా ఘటనను తీవ్రంగా ఖండించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

సంక్షేమ హాస్టళ్ల సిబ్బంది సమయపాలన పాటించాలి

అంబర్‌పేట, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్ల సిబ్బంది సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎకానమికల్లీ వీకర్స్ సెక్షన్ (ఈడబ్ల్యూఎస్) రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, నేతలు అనిల్, కృష్ణలు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి శనివారం వినతిపత్రం అందజేశారు. అన్ని హాస్టళ్లలో ఆకస్మిక తనిఖీలు చేయాలని కలెక్టర్‌ను కోరారు. చాలా మంది వార్డెన్‌లు వారానికి, నెలకు ఒకసారి హాస్టల్‌కు వస్తున్నారని ఆరోపించారు.



కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతిపత్రం అందజేస్తున్న ప్రభాకర్‌రెడ్డి

నాలాలో వ్యర్థాల తొలగింపు

పంజాగుట్ట, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): సమస్యలపై శంఖారావం కార్యక్రమంలో సమస్యలు వెల్లువెత్తాయి అనే శీర్షికతో ఈ నెల 13న ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. శనివారం మధురా నగర్ డి-బ్లాక్ పార్కు ఎదురుగా నాలా నుంచి వ్యర్థాల తొలగింపు పనులు ప్రారంభించారు. నాలా నుంచి ప్లాస్టిక్ బాటిళ్లు ఇతర వ్యర్థాలను వెలికి తీశారు. రహమత్‌నగర్ ప్రాంతంలో నాలా ఓపెన్‌గా ఉండడంతో బస్తీ వాసులు వ్యర్థాలు నాలాలో పడేస్తున్నారని, అవి ప్రవాహానికి వచ్చి కాలనీలో నాలాలో పేరుకుపోతున్నాయని కాలనీ సంక్షేమ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.ప్రతాప్ రెడ్డి, కోడె సాంబశివరావు అన్నారు. వ్యర్థాలు నాలాలో పడేయకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వ్యర్థాలు తొలగించాలని వారు కోరారు.



నాలా నుంచి వెలికి తీసిన ప్లాస్టిక్ బాటిళ్లు, వ్యర్థాలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

సనాతన ధర్మం, మహిళలు, చిన్నారుల రక్షణకు కృషి

● రాష్ట్రీయ యువ హిందూ వాహిని స్వచ్ఛంద సంస్థ

పంజాగుట్ట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): సనాతన ధర్మ ప్రచారం, గోసంరక్షణ, వివాహ మద్దతు, విద్య, ఆరోగ్యం, మహిళలు, చిన్నారుల రక్షణకు కృషి చేస్తున్నామని రాష్ట్రీయ యువ హిందూ వాహిని స్వచ్ఛంద సంస్థ జాతీయ అధ్యక్షుడు మహంత్ అనురాగ్ భృగువంశీ గోస్వామి అన్నారు. న్యాయవాది ముసుగులో అరాచకాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ మహిళా విభాగం జాతీయ ఉపాధ్యక్షురాలిగా నగరానికి చెందిన స్మితా గ్రంధిని, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా సినీనటి పసుపులేటి మాధవీలతను నియమిస్తూ వారికి నియామక పత్రాలను ఆయన అందజేశారు. తమది రాజకీయేతర సంస్థ అని, తమ సంస్థ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా చేపడుతున్న కార్యక్రమాల వివరాలను ఆయన తెలిపారు. నగరానికి చెందిన న్యాయవాది హబీబ్ సుల్తాన్ అలీ చాలా మంది మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని, అతడిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, అతనిని అరెస్టు చేయాలని, పీడీ యాక్ట్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వారిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. సమావేశంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



స్మితా గ్రంధి, మాధవీలతకు నియామక పత్రాలు అందజేస్తున్న సంస్థ జాతీయ అధ్యక్షుడు అనురాగ్ భృగువంశీ గోస్వామి



గోధుమ మెక్కలను నిమజ్జనం చేస్తున్న పీజీ కళాశాల విద్యార్థులు

సైఫాబాద్ పీజీ కళాశాలలో తీజ్ వేడుకలు

ఖైరతాబాద్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): సైఫాబాద్ పీజీ కళాశాలలో తీజ్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శ్రావణ మాసం సందర్భంగా కళాశాలలో పూజలు చేసి గోధుమ మొక్కలను 8 రోజుల పాటు పూజించి 9వ రోజున వాటిని నిమజ్జనం చేశారు. కళాశాలలో యువతులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి తీజ్ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లక్ష్మణ్ నాయక్, వైస్ ప్రిన్సిపాల్ నవనీత, ప్రతినిధులు మోహన్‌బాబు, బాలకోటి, అన్వేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

అంటువ్యాధులపై అప్రమత్తత అవసరం

● చౌకగా దొరికే ఆహార పదార్థాలు హానికరం
● ఆరోగ్య రంగంలో పరిశోధనలకు ప్రాధాన్యత పెరగాలి
● ఎన్‌సీడీతో 60 నుంచి 65 శాతం మంది మృతి
● డీజీహెచ్‌ఎస్ ప్రొఫెసర్ అతుల్ గోయెల్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): అంటువ్యాధులపై అప్రమత్తత అవసరమని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్‌ఎస్) ప్రొఫెసర్ అతుల్ గోయెల్ అన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో శనివారం నిర్వహించిన క్లినికల్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్ సొసైటీ (సీఐడీఎస్) సమావేశాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌకగా దొరికే ఆహారంలో ఆరోగ్యానికి హాని కలిగించే షుగర్, కార్బోహైడ్రేడ్ వంటి పదార్థాలు ఉంటున్నాయని, ఇమ్యునిటీని పెంచే ఫ్రెష్ ఫుడ్, డ్రై ఫ్రూట్స్, పండ్ల ధర ఎక్కువగా ఉంటుందన్నారు. మన దేశంలో 60 నుంచి 65 శాతం మంది వరకు నాన్ కమ్యూనికల్ డీసీజ్ (ఎన్‌సీడీ) కారణంగా చనిపోతున్నారని తెలిపారు. ఆరోగ్య రంగంలో పరిశోధనలకు ప్రాధాన్యత పెరగాలని, డయాగ్నోస్టిక్ చికిత్స విధానాలు సరళీకృతంగా ఉండాలని, పరిశోధన సంస్థలు వీటిపై దృష్టి పెట్టాలని అన్నారు. ఐసీయూల్లో చికిత్స పొందుతున్న రోగుల్లో కొందరు ఇన్‌ఫెక్షన్ కారణంగా చనిపోతున్నట్లు తెలుస్తోందన్నారు. సమావేశంలో అపోలో ఆస్పత్రుల ఎంటర్ ప్రైజ్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి మాట్లాడుతూ కోవిడ్ లాంటి ఉపద్రవాలు వస్తే తట్టుకొని నిలబడేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. సీఐడీఎస్ అధ్యక్షుడు డాక్టర్ జార్జ్ ఎం వర్గీస్, సిడ్‌స్కాన్, ఆర్గనైజింగ్ చైర్ డాక్టర్ సునీత నర్రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశంలో ప్రజారోగ్యానికి ముప్పు తెచ్చేవిగా రెండు క్లిష్టమైన సవాళ్లు ఉన్నాయన్నారు. అవి యాంటీ మైక్రోబయల్ రెసిసెన్స్ (ఏఎంఆర్), ఎమర్జింగ్ ఇన్ఫెక్షన్లు అన్నారు. రోగ నిర్ధారణ, కొత్త యాంటీబయాటిక్‌లను అభివృద్ధి చేయడానికి పరిశోధన అత్యవసరమన్నారు. ఈ రంగంలో నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వ ప్రైవేట్ రంగాల మధ్య సహకారాన్ని పెంచాల్సిన అవసరముందన్నారు. అంటువ్యాధులను నివారించడానికి అంటువ్యాధి నిపుణులు, ఎపిడెమియాలజిస్టులు, పశువైద్యులు, పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రజారోగ్య అధికారులతో సహా బహుళ విభాగాలలో సహకారం అవసరం ఉందన్నారు. ఈ సవాళ్లను పరిష్కరించడానికి ఇంటర్ డిసిప్లినరీ సహకారాల ఏర్పాటుకు సీఐడీఎస్ మద్దతు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో సీఐడీఎస్ సెక్రటరీ డాక్టర్ వసంత్ నాగ్వేకర్, సీఐడీఎస్ కోశాధికారి డాక్టర్ అశ్విని తయాడే, సిడ్‌స్కాన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ వెంకట్ రమేష్, సిడ్‌స్కాన్ సైంటిఫిక్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఓసీ అబ్రహం తదితరులు పాల్గొన్నారు.



సీఐడీఎస్ సమావేశంలో పాల్గొన్న ప్రొ.అతుల్‌గోయల్, సంగీతారెడ్డి, డాక్టర్ సునీతా నర్రెడ్డి

టెన్త్ ఆపేసిన వారికి ఐటీలో శిక్షణ

● ఎల్ఐటీ మైండ్ ట్రీ ఫౌండేషన్, ఎడ్యునెట్ ఫౌండేషన్

హైదరాబాద్ సిటీ , ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ) ధార్వాడ్, ఎడ్యునెట్ ఫౌండేషన్, ఎల్‌టీఐ మైండ్‌ట్రీ ఫౌండేషన్ సంయుక్తంగా ప్రారంభించిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో సర్టిఫికెట్ ప్రోగ్రాం అపూర్వ విజయం సాధించిందని ఎల్‌టీఐ మైండ్ ట్రీ చీఫ్ సస్టైనబిలిటీ ఆఫీసర్ పనీష్‌రావు అన్నారు. టెన్త్ తర్వాత చదవు ఆపేసిన యువతకు అవసరమైన ఐటీ నైపుణ్యాలను అందించడానికి, తద్వారా సాంకేతికతతో నడిచే కెరీర్‌లోకి ప్రవేశించేందుకు వీలుగా రూపొందించబడిన ఈ సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌తో 80 మంది విద్యార్థులు లబ్ధి పొందారన్నారు. డిజిటల్ ఎకానమీలో ప్రతిభావంతులను తీర్చిదిద్దుతామని ఎడ్యునెట్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నగేష్‌సింగ్ తెలిపారు. ప్రాక్టికల్ శిక్షణతో 80 మంది పట్టాలను అందుకున్నారన్నారు. వారిలో చాలామంది ఉపాధి అవకాశాలను పొందారని తెలిపారు.

కమ్యూనిటీ హాల్‌కు తాళం తీయించండి

బంజారాహిల్స్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆదిపత్య పోరుతో జీహెచ్ఎంసీ అధికారులు ఎల్లారెడ్డిగూడ పీజేఆర్ కమ్యూనిటీ హాల్‌కు వేసిన తాళం వెంటనే తొలగించాలని స్థానికులు, ఎంఐఎం నాయకులు డిమాండ్ చేశారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేదలు శుభకార్యాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు కమ్యూనిటీ హాల్ నిర్మించారని గుర్తు చేశారు. కమ్యూనిటీ హాల్ నిర్వహణ విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య విభేదాలు తలెత్తడంతో జీహెచ్ఎంసీ అధికారులు తాళం వేశారన్నారు. ఈ మేరకు అధికారులకు వినతిపత్రం సమర్పించారు. వెంటనే తాళం తీయించి బస్తీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని ఎంఐఎం నాయకుడు నాగేష్, స్థానికులు నాగరాజు, హరిగౌడ్ తదితరులు కోరారు.

జీహెచ్ఎంసీలో బదిలీలు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీలో అంతర్గత బదిలీలు మొదలయ్యాయి. పలు సర్కిళ్లలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వర్తిస్తున్న 27 మంది సహాయ వైద్యాధికారులు(ఏఎంహెచ్‌ఓలు), డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు(డీఈఈ)లకు స్థానచలనం కల్పిస్తూ కమిషనర్ ఆమ్రపాలి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలో సంస్థలోని ఇతర విభాగాల్లోనూ బదిలీలు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. జూనియర్ అసిస్టెంట్ నుంచి ఏఎంసీ వరకు మూడేళ్ల కంటే ఎక్కువకాలం ఒకేచోట పనిచేస్తున్న వారికి స్థానచలనం కలగనుంది. బల్దియా పాలనా విభాగం ఇప్పటికే కసరత్తు పూర్తి చేసి జాబితా సిద్ధం చేసింది.


పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు వినతిపత్రం ఇస్తున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ తదితరులు

బీసీల 42 శాతం రిజర్వేషన్లను పెంచిన తరువాతే .. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్

తార్నాక, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): బీసీల కులగణన ప్రక్రియను ప్రారంభించి, 42 శాతం రిజర్వేషన్లను పెంచిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ శనివారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలకు అనేక రకమైన హామీలను ఇచ్చారన్నారు. ప్రధానంగా బీసీ జనగణన చేపట్టి, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు కేటాయించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 7నెలలు గడుస్తున్నా బీసీ జనగణను చేపట్టకుండానే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతుందని తీవ్రంగా మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

ప్రముఖ మాజీ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మృతి


బెర్నాడ్ (ఫైల్)

తిరుమలగిరి, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి గాంధీనగర్‌కు చెందిన యూ నిటీ స్పోర్ట్స్ అకాడమీ కార్యదర్శి రాష్ట్ర మాజీ ఫుట్‌బాల్ క్రీడాకారుడు బెర్నాడ్ (58) శనివారం ఉదయం బొల్లారంలోని తన నివాసంలో గుండెపోటుతో మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. యూనిటీ స్పోర్ట్స్ అకాడమీ సభ్యుడు మైఖెల్ అబ్రహం ఆయన మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. తిరుమలగిరి ప్రాంతానికి చెందిన పలువురు ఫుట్‌బాల్ క్రీడాకారులు ఆయన కుటుంబానికి సంతాపాన్ని వ్యక్తం చేశారు.

యువకుడి అదృశ్యం

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్; ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లో రైలు దిగిన బిలాస్‌పూర్‌వాసి అదృశ్యమయ్యాడు. సికింద్రాబాద్ రైల్వే ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. బిలాస్‌పూర్‌కు చెందిన మహేంద్ర విఠల్ సాయి రాజు(19) వైద్యం కోసం ఈనెల 16న బిలాస్‌పూర్ నుంచి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. సికింద్రాబాద్‌లో దిగిన సాయిరాజు కనిపించకుండా పోయాడు. విషయం తెలుసుకున్న తండ్రి వర్ధరాజు ఈనెల 17న సికింద్రాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దమ్మాయిగూడలో పండ్ల బండ్లపైకి దూసుకువెళ్లిన కారు

●ఇరువురికి స్వల్పగాయాలు


దమ్మాయిగూడలో పండ్ల బండ్ల వైపు దూసుకువెళ్లిన కారు

జవహర్‌నగర్, ఆగస్ట్ 17 (ఆంధ్రజ్యోతి) : మద్యం మత్తులో కారు నడుపుతున్న ఓ యువకుడు అతివేగంగా రోడ్డు పక్కన ఉన్న తోపుడు బండ్లపైకి దూసుకువెళ్లిన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడలో జరిగింది. ఎస్‌హెచ్‌వో నాగరాజు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలాజీనగర్ పరిధిలోని సంతోష్‌నగర్‌లో నివాసం ఉంటున్న సురేశ్ తన మిత్రుడితో కలిసి శుక్రవారం రాత్రి కారులో బయలుదేరారు. దమ్మాయిగూడలోని ప్రధాన కూడలి వద్ద రోడ్డు పక్కన పండ్లు అమ్ముతున్న బండ్లవైపు కారు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో పండ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. అక్కడే ఉన్న ఇరువురికి స్వల్ప గాయాలైనాయి. పండ్ల వ్యాపారులు తమకు తీవ్ర నష్టం కలిగిందని, మాకు న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి


అభయశాస్త్రి (ఫైల్)

ఏఎస్‌రావునగర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై నిర్మాల వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. కందిగూడ చౌరస్తా క్రాంతి పార్క్ రాయల్‌లో నివాసం ఉంటున్న పిల్లుట్ల అభయశాస్త్రి(80) ఉదయం కందిగూడ చౌరస్తా నుంచి ఈశ్వరీపురి కాలనీ మెయిన్ రోడ్ వరకు మార్నింగ్ వాకింగ్ చేస్తూ వచ్చాడు. తిరిగి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో చిన్నసాయిబాబ ఆలయం వద్ద ఎదురుగా అతివేగంతో వచ్చిన కారు(టిఎస్08ఇజె3335) అభయశాస్త్రిని ఢీకొట్టింది. తీవ్రగాయాలు కావడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నిర్మాల వెంకన్న తెలిపారు.


మద్యం బాటిళ్లతో నిందితులు, పోలీసులు

విదేశీ మద్యం స్వాధీనం.. ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల అరెస్టు

మల్కాజిగిరి, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా విదేశీ మద్యం అమ్ముతున్న ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులను మల్కాజిగిరి ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి నవీన్‌కుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ ముకుందరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఎక్సైజ్ పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారంతో ఈనెల 16న సఫిల్‌గూడలో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు అతని వద్ద కర్ణాటకకు చెందిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అతడిని విచారించగా ఈసీఐఎల్ సాకేత్ దగ్గర ఉన్న శ్రీయుగ ఎన్‌క్లేవ్‌కు చెందిన కందాడి రఘునాథరెడ్డి (50) వద్ద కొనుగోలు చేసినట్లు చెప్పాడు. ఈమేరకు రఘునాథరెడ్డి ఇంటిపై పోలీసులు దాడిచేసి 100 విదేశీమద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. రఘునాథరెడ్డితో పాటు మద్యం కొనుగోలు చేసిన నల్లకుంటకు చెందిన నడిమెల హరికృష్ణ (46)లను అరెస్టుచేసినట్లు తెలిపారు. వీరిద్దరు ప్రభుత్వ పాఠ్యపుస్తకాల ప్రింటింగ్ ప్రెస్‌లో ఉద్యోగులు అని పేర్కొన్నారు.

కోల్‌కత్తాలో మహిళా వైద్యురాలిపై హత్యాచారానికి నిరసనగా..

వైద్యుల ర్యాలీ


క్లాక్ టవర్ వద్ద నిరసనలో సికింద్రాబాద్ దంత వైద్యులు

కోల్‌కత్తాలో వైద్యురాలిపై జరిగిన ఘటనపై ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న వైద్యులకు ప్రత్యేక రక్షణ కల్పించాలని, నిందితుడికి ఉరిశిక్ష విధించాలని డిమాండు చేస్తూ వివిధ ఆస్పత్రులలోని వైద్యులు తమ నిరసనను వ్యక్తం చేశారు.

రెజిమెంటల్‌బజార్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): కోల్‌కత్తాలో మహిళా వైద్యురాలిపై అత్యాచారం చేసి, హత్యచేసిన నిందితుడికి ఉరిశిక్ష విధించాలని సికింద్రాబాద్ దంత వైద్యుల సంఘం డిమాండ్ చేసింది. శనివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్, మెట్రోస్టేషన్ నుంచి క్లాక్‌టవర్ అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ దంత వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ అబేద్ అలీ, కార్యదర్శి గట్టు సుభాష్ మాట్లాడుతూ...ప్రాణాలు కాపాడే వైద్యుల ప్రాణాలకే రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య రంగంలో పనిచేస్తున్న వారి రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను తేవాలని డిమాండ్ చేశారు. బాధితురాలు, ఆమె కుటుంబానికి సంఘీభావం తెలిపేందుకు ఒక రోజు అన్ని దంత ఆస్పత్రులను మూసివేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పవన్ మహత్మ, దినేష్, నూతన్, ప్రేమ్ చైతన్య, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.


సెయింట్ మేరీస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థుల ర్యాలీ

రెజిమెంటల్‌బజార్ : కోల్‌కత్తాలో మహిళా వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటనకు నిరసనగా సికింద్రాబాద్ సెయింట్ మేరీస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు, లెక్చరర్లు ర్యాలీ నిర్వహించారు. శనివారం కాలేజ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ క్లాక్‌టవర్, ప్యాట్నీ సెంటర్, హరిహరకళాభవన్ మీదుగా కాలేజ్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ఫాదర్ ఎరువా బాల, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మురళీధర్‌రావు, ప్రొఫెసర్ జూడ్, హెడ్‌ఓడీలు, ఫ్యాకల్టీ పాల్గొన్నారు.

మారేడుపల్లి : పీజీ వైద్యురాలి హత్యాచార సంఘటనకు నిరసనగా ఐఎంఏ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు శనివారం వెస్ట్ మారేడుపల్లిలోని గీతా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామచంద్రారెడ్డి, డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ మేఘనారెడ్డి, నర్సులు, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది ఆస్పత్రి సేవలను నిలిపివేస్తూ బంద్‌కు మద్దతు తెలుపుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు.


బంద్‌కు మద్దతు తెలుపుతున్న వెస్ట్ మారేడుపల్లిలోని గీతా మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఎండి డాక్టర్ రామచంద్రారెడ్డి, వైద్యులు, నర్సులు, సిబ్బంది

ఇష్టంతో చదివితే..

భవిష్యత్ అద్భుతం

● కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

● ఘనంగా కస్తూర్బా గాంధీ మహిళా జూనియర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు

మారేడుపల్లి, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): ఇష్టంతో చదివితే భవిష్యత్ అద్భుతంగా ఉంటుందని కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. శనివారం కస్తూర్బా గాంధీ మహిళా జూనియర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్ కస్తూర్బాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతిప్రజ్వలన చేసి గోల్డెన్‌జూబ్లీ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద, మధ్యతరగతి, ధనిక వర్గాలకు చెందిన విద్యార్థినులు ఈ కళాశాలలో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉన్నారని గుర్తుచేశారు. క్రీడల్లో సైతం విద్యార్థినులు రాణించి, దేశ కీర్తిప్రతిష్టలను తీసుకువచ్చిన ఘనత ఈ కళాశాలకు దక్కిందన్నారు. 1973లో అతి తక్కువ మంది విద్యార్థులతో ప్రారంభమయిన ఈ కళాశాల ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారని ఆయన కొనియాడారు. అనంతరం విద్యలో, క్రీడల్లో రాణించినవారికి బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యాక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదేవిధంగా కళాశాల ఆవరణలో ఆర్ట్ గ్యాలరీ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. చిత్రకళలో నైపుణ్యం ఉన్న విద్యార్థినులు అరుదైన చిత్రకలను గీసి ఔరా అనిపించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ గోపాలచారి, డాక్టర్ డి. గంగాధర్‌రావు, సత్యేంద్రవర్మ, బి.హనుమంతరావు, కె.రమాదేవి, బిపి.చక్రవర్తి, ఎం.వినయ్ కుమార్, జనార్ధన్ బాయిల్, రవిశంకర్, ప్రిన్సిపల్ డాక్టర్ చారుమతి దేవి తదితరులు పాల్గొన్నారు.


ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు


కస్తూర్బాగాంధీ మహిళా జూనియర్ కళాశాల గోల్డెన్‌జూబ్లీ ఉత్సవాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్


ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసిన సికింద్రాబాద్ ఆర్యవైశ్య క్లబ్ సభ్యులు

విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

బౌద్ధనగర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): న్యూఅశోక్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు శనివారం సికింద్రాబాద్ ఆర్యవైశ్యక్లబ్ సభ్యులు ఉచితంగా స్కూల్ బ్యాగ్స్‌ను పంపిణీ చేశారు. ఆర్యవైశ్యక్లబ్ అధ్యక్షుడు ప్రొద్దుటూరి వెంకటేశ్వరరావు (బాబు) అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు పోకల రాజనరసింహారావు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు స్కూల్స్ బ్యాగులను అందజేశారు. సికింద్రాబాద్ ఆర్యవైశ్యక్లబ్ పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, అందులో భాగంగా పేద విద్యార్థులకు ఈ బ్యాగులను పంపిణీ చేశామని తెలిపారు. ముందు, ముందు ఈ ఆర్యవైశ్యక్లబ్ మరిన్ని స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. చిరంజీవులు అక్షర, సహస్ర, వీవంశ్ సహకారంతో ఈ బ్యాగులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ చైర్మన్ రవికంటి రామ్‌దేవ్, ప్రధానకార్యదర్శి టి.ప్రభాకర్, కోశాధికారి పి.రమేష్, కె.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



జోషి కాంపౌండ్‌లో స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సామల హేమ

సివరేజీ సమస్యను పరిష్కరిస్తాం

● కార్పొరేటర్ హేమ

బౌద్ధనగర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి డివిజన్ జోషి కాంపౌండ్‌లో సివరేజీ సమస్యను పరిష్కరిస్తామని స్థానిక కార్పొరేటర్ సామల హేమ తెలిపారు. శనివారం అధికారులతో కలిసి కార్పొరేటర్ జోషి కాంపౌండ్‌లో పర్యటించి స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సివరేజీ సమస్య అధికంగా ఉందని, దీంతో మురికినీరు రోడ్లపై పారుతుందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాజుసుందర్, సుభాష్ పాల్గొన్నారు.


జయంతి అపార్ట్‌మెంట్‌వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని, కార్పొరేటర్ మహేశ్వరి తదితరులు

ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

బేగంపేట, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం బేగంపేట డివిజన్ బ్రాహ్మణవాడిలోని జయంత్ అపార్ట్‌మెంట్ పరిసరాల్లో అధికారులతో కలిసి ఆయన పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో సివరేజీ లైన్ అస్తవ్యస్తంగా ఉండడంతో పాటు వర్షపునీరు రోడ్లపై నిలువ ఉండడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలిపారు. పలు చోట్ల రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ ప్రాంతంలో నూతన సీవరేజీ లైన్ నిర్మాణంతో పాటు రోడ్ల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఎమ్మెల్యే తలసాని ఆదేశించారు. కార్యక్రమంలో పలు విభాగాల అధికారులతో పాటు నాయకులు టి.శ్రీహరి, నరేందర్, శేఖర్, ఆరీఫ్, శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.


స్వామివారి కల్యాణంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

అంగరంగ వైభవంగా లక్ష్మీవేంకటేశ్వర స్వామి కల్యాణం

మల్కాజిగిరి, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం శ్రీవారి కల్యాణోత్సవాన్ని భక్తుల మధ్య ఆలయ ఆరుబయట వైభవంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కార్పొరేటర్లు ఉరపల్లి శ్రవణ్, క్యానం రాజ్యలక్ష్మి , భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు.

గణేశ్ నవరాత్రోత్సవాలను

శాంతియుతంగా నిర్వహించుకోవాలి

● ఏసీపీ జైపాల్‌రెడ్డి

బౌద్ధనగర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): గణేశ్ నవరాత్రోత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని చిలకలగూడ డివిజన్ ఏసీపీ జైపాల్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం సీతాఫల్‌మండి మల్టీపర్పస్ ఫంక్షన్ హాలులో చిలకలగూడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అనుదీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి మండపాల నిర్వాహకుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. త్వరలో వినాయకచవితి పండుగ వస్తుందని, ప్రతిసంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కులమతాలకతీతంగా శాంతియుత వాతావరణంలో గణపతి నవరాత్రోత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. ముఖ్యంగా వదంతులను నమ్మవద్దని, సోషల్‌మీడియాలో తప్పుడు మెసేజ్‌లను పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండపాల నిర్వాహకులు ఆయా విభాగాల అధికారుల నెంబర్లను దగ్గర పెట్టుకోవాలన్నారు. చెట్ల కొమ్మల నరికివేత, రోడ్లు, గుంతలు పూడ్చే విషయంలో జీహెచ్‌ఎంసీ అధికారులతో సంప్రదిస్తామని తెలిపారు. ముఖ్యంగా యువకులు సమన్వయం పాటించాలని, అర్ధరాత్రులు నెంబర్లులేని బైక్‌లపై తిరగవద్దని సూచించారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ ఆయా ప్రాంతాల్లో ఏర్పాటుచేసే మండపాల సమాచారాన్ని నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసులకు సమాచారమందించాలన్నారు. డీజేలకు అనుమతి లేదన్నారు. ముఖ్యకూడళ్లలో సీసీ కెమెరాలతో పాటు పికెట్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో చిలకలగూడ, వారాసిగూడ, లాలాగూడ పోలీస్‌స్టేషన్ల పరిధిలో మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు. ఇన్‌స్పెక్టర్ కరుణాకర్‌రెడ్డి(లాలాగూడ), ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ కె.రమేష్‌గౌడ్ (వారాసిగూడ), అడ్మిన్ ఎస్సైలు బాలరాజు, సుధాకర్, ఎస్సైలు జ్ఞానేశ్వర్, షాహిద్, కరుణాకర్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, నాగరాజు, సబిత తదితరులు పాల్గొన్నారు.


గణపతి మండపాల నిర్వాహకుల సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ జైపాల్‌రెడ్డి, చిత్రంలో ఇన్‌స్పెక్టర్ అనుదీప్


పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇస్తున్న సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

సనత్‌నగర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై నిషేధం అనే అంశంపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు సనత్‌నగర్ డివిజన్‌లోని మోడల్ కాలనీ గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వటం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడకుంటా జాగ్రత్తగా ఉండాలని సందేశం ఇచ్చారు. సారిపల్లి కొండలరావు మాట్లాడుతూ మత్తులో పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి ఇన్‌స్పెక్టర్ అఖిల, నిర్వాహకులు. టి.శాయి. సుబ్బారెడ్డి, రాజేందర్, హరిబాబు, నాగమణి రాజేశ్వరి, చంద్రశేఖర్. దశరథ రెడ్డి పాల్గొన్నారు.


ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను కలిసిన తెలంగాణ ఉద్యమకారుల సమితి చైర్మన్ ఎస్.యాదగిరి, సంఘం సభ్యులు

అమరుల కుటుంబాలకు, కళాకారులకు న్యాయం చేయాలి

● ఎస్.యాదగిరి

అడ్డగుట్ట, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారుల సమితి చైర్మన్ ఎస్.యాదగిరి ఆధ్వర్యంలో శనివారం తార్నాకలోని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ ఉద్యమకారులకు, అమరుల కుటుంబాలకు, కళాకారులకు న్యాయం చేయాలని కోరడం జరిగిందన్నారు. కోదండరాంను కలిసినవారిలో సంఘం సభ్యులు తుమ్మల ప్రపూర్ణరాంరెడ్డి, రంగారెడ్డి, కొండస్వామి, యాదగిరి ఉన్నారు.


గెస్ట్ లెక్చరర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్‌సిటీ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): మాసబ్‌ట్యాంక్‌లోని ప్రభుత్వ ఉన్నత అధ్యయన సంస్థలో బీఈడీ, ఎంఈడీ కోర్సుల్లో తాతాల్కిక పద్ధతిన బోధించేందుకు గెస్ట్ లెక్చరర్లను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిలాసఫీ, సైకాలజీ, సోషియాలజీ, రీసెర్చ్ మెథడాలజీ, స్టాటిస్టిక్స్, ఇంగ్లీష్, ఐసీటీ/కంప్యూటర్, ఫిజికల్ ఎడ్యుకేషన్, విజువల్ ఆర్ట్స్, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్‌లో బోధించేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పోస్టు గ్రాడ్యుయేషన్, ఎంఈడీలో కనీసం 55 శాతం మార్కులు సాధించి ఉండాలని, ఇంగ్లీష్‌లో బోధనలు చేయాల్సి ఉంటుందని చెప్పారు. అర్హత కలిగిన వారు ఈనెల 21న సాయంత్రం 4.30 గంటలలోపు మాసబ్‌ట్యాంక్‌లోని ప్రభుత్వ ఉన్నత అధ్యయన సంస్థలో దరఖాస్తులు అందజేయాలని, మరిన్ని వివరాలకు 9963119534 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.


పారిశుధ్యంపై సమావేశం నిర్వహిస్తున్న ఖైరతాబాద్ సర్కిల్ ఉప కమిషనర్ జగన్

పారిశుధ్య నిర్వహణ సజావుగా జరగాలి : జడ్సీ

ఖైరతాబాద్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం వాణిజ్య కార్యకలాపాలకు రాత్రి సమయాన్ని పొడిగించడంతో ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణపై 24 గంటల పాటు పర్యవేక్షించాలని ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి అన్ని సర్కిళ్ల ఉప కమిషనర్లకు సూచించారు. జోనల్ కమిషనర్ ఆదేశాలతో అన్ని సర్కిళ్ల ఉప కమిషనర్లు వైద్యాధికారులు, శానిటేషన్ ఏజెన్సీలైన మెక్‌క్లీన్, ఐక్సోరా ప్రతినిధులతో శనివారం సమావేశాలు నిర్వహించారు. వాణిజ్య కార్యకలాపాలు జరిగే ప్రాంతాల్లో 24 గంటల పాటు స్వీపింగ్ జరగాలని, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి తరలింపజేయాలని ఏజెన్సీ ప్రతినిధులకు తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో లోపాలు కనిపిస్తే ఏజెన్సీలకు జరిమానాలు తప్పవని జడ్సీ హెచ్చరించారు. ఈ పనులను ఆయా సర్కిళ్ల వైద్యాధికారులు, ఉప కమిషనర్లు పర్యవేక్షిస్తారని తెలపారు.


గోధుమ మొక్కలను నిమజ్జనం చేస్తున్న పీజీ కళాశాల విద్యార్థులు

సైఫాబాద్ పీజీ కళాశాలలో తీజ్ వేడుకలు

ఖైరతాబాద్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): సైఫాబాద్ పీజీ కళాశాలలో తీజ్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శ్రావణ మాసం సందర్భంగా కళాశాలలో పూజలు చేసి, గోధుమ మొక్కలను 8 రోజుల పాటు పూజించి 9వ రోజున వాటిని నిమజ్జనం చేశారు. కళాశాలలో యువతులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి తీజ్ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లక్ష్మణ్ నాయక్, వైస్ ప్రిన్సిపాల్ నవనీత, ప్రతినిధులు మోహన్‌బాబు, బాలకోటి, అన్వేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.